# నీటి యాజమాన్య వ్యవస్థలో సాగునీటి సంఘాల విధులు, బాధ్యతలు



## జల వనరుల శాఖ

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

# విషయ సూచిక


| క్రమ సంఖ్య | విషయము | పేజీ నెంబరు |
|---|---|---|
| 1. | నీటి పారుదల వ్యవస్థ యాజమాన్య చట్రం | 1 |
| 2. | సాగునీటి వినియోగదారుల సంఘం మరియు ఉప-సంఘాల విధుల చట్రం | 2 |
| 3. | సాగునీటి సామర్థ్యం | 3 |
| 4. | సాగునీటి సంఘాలు ఎందుకు? | 4 |
| 5. | చట్టం యొక్క ఉద్దేశ్యములు | 4 |
| 6. | నీటి పారుదల వ్యవస్థ | 5 |
| 7. | సాగునీటి వ్యవస్థలో రైతు సంఘాలు | 5 |
| 8. | సాగునీటి సంఘాలు - సభ్యత్వము | 6 |
| 9. | పదవీకాలం | 7 |
| 10. | ఎపెక్సు కమిటీ - విధులు | 7 |
| 11. | రీకాల్ ప్రక్రియ (అవిశ్వాస తీర్మానం) | 7 |
| 12. | ఉప సంఘాలు (సబ్-కమిటీలు) | 8 |
| 13. | పనుల ఉప సంఘం (సబ్-కమిటీ) | 8 |
| 14. | ఆర్థిక వనరుల ఉపసంఘం (సబ్-కమిటీ) | 9 |
| 15. | నీటి యాజమాన్య ఉపసంఘం (సబ్-కమిటీ) | 9 |
| 16. | పర్యవేక్షణ, మూల్యాంకన, శిక్షణ ఉపసంఘం (సబ్-కమిటీ) | 10 |
| 17. | రైతు సంస్థలలో ఖాళీల భర్తీ | 10 |
| 18. | రైతు సంఘముల విధులు | 11 |
| 19. | ఛైర్మన్ / అధ్యక్షుని విధులు | 12 |
| 20. | వైస్ ప్రెసిడెంట్ / వైస్ ఛైర్మన్ విధులు | 13 |
| 21. | మేనేజింగ్ కమిటీ విధులు | 14 |
| 22. | మేనేజింగ్ కమిటీలో కో - ఆప్టెడ్ సభ్యులు | 14 |
| 23. | సభ్యుల హక్కులు | 14 |
| 24. | వ్యక్తిగత నీటి వినియోగదారుల బాధ్యత | 15 |
| 25. | సర్వసభ్య సంఘం అధికారాలు | 15 |
| 26. | సర్వసభ్య సమావేశాలు | 16 |
| 27. | మేనేజింగ్ కమిటీ సమావేశాలు | 16 |

| | | |
|---|---|---|
| 28. | సాధారణ నిర్వహణ పనులు | 17 |
| 29. | సాంకేతిక అనుమతికి అధికారాలు | 17 |
| 30. | వ్యవస్థ నిర్వహణ విధానం | 18 |
| 31. | ఆచరణాత్మక ప్రణాళిక నీటి కేటాయింపు | 19 |
| 32. | నీటి క్రమబద్ధీకరణ | 20 |
| 33. | కాంపిటెంట్ అథారిటీ - విధులు (ఇంజనీరింగ్) | 20 |
| 34. | రైతు సంస్థలు - ఆర్థిక వనరులు | 21 |
| 35. | సాగునీటి సంఘం ఆఫీసు ఏర్పాటు | 22 |
| 36. | నీటి పన్ను వివరాలు | 23 |
| 37. | రైతు సంస్థలకు నీటితీరువాలోని వాటా | 23 |
| 38. | నేరములు | 24 |
| 39. | శిక్షలు | 24 |
| 40. | వివిధ సంఘాలలో వివాదములు - పరిష్కారములు | 24 |
| 41. | అప్పీలు | 25 |
| 42. | నిర్వహించవలసిన రికార్డులు | 25 |
| 43. | ఆర్థిక తనిఖీ విధానము | 26 |
| 44. | సామాజిక తనిఖీ లక్ష్యములు | 26 |
| 45. | సామాజిక తనిఖీ అంశములు | 26 |
| 46. | సామాజిక తనిఖీ అమలు విధానము | 27 |
| 47. | రాజీనామాల ఆమోదము | 27 |
| 48. | ఆర్థిక బడ్జెట్ తయారుచేయుట | 27 |
| 49. | జలవనరుల శాఖ సహకారం | 28 |
| 50. | రెవెన్యూ శాఖ సహకారం | 28 |
| 51. | వ్యవసాయ శాఖ సహకారం | 29 |
| 52. | నీటి ప్రవాహ కొలతలు - వాటి అవసరం | 29 |
| 53. | నీటి ప్రవాహ కొలతలు పద్ధతులు | 30 |
| 54. | నడవడిక సరిగా లేని మరియు అనర్హతకు లోనైన మేనేజింగ్ కమిటీ సభ్యుల, అధ్యక్ష / ఉపాధ్యక్ష, ఛైర్మన్ / వైస్ ఛైర్మన్‌లకు సంబంధించిన చర్య | 30 |
| 55. | అనుబంధము - 1 (రికార్డుల నమూనాలు) | 31-44 |
| 56. | పంటల వారీగా నీటి అవసరత | 45 |
| 57. | సాగునీటి సంఘం పనితీరుపై స్వయం సమీక్షకు ప్రమాణాలు-సూచికలు | 46-50 |
| 58. | కాలువల పటము | 51 |

# నీటి పారుదల వ్యవస్థ యాజమాన్య చట్రం



# సాగునీటి వినియోగదారుల సంఘం మరియు ఉప-సంఘాల విధుల చట్రం



# సాగునీటి సామర్థ్యం

- 12వ పంచవర్ష ప్రణాళిక (2012-17) కాలంలో సాగునీటి వినియోగ సామర్థ్యము 20 శాతం పెంచవలసి ఉంటుంది.
- ప్రతి సాగునీటి వినియోగదారుల సంఘం తమ సాగునీటి వినియోగ సామర్థ్యాన్ని లెక్కించాలి.
- విడుదల చేసిన నీరు మరియు సాగు అయిన ప్రాంతాన్ని (విస్తీర్ణం) బట్టి క్రింద తెల్పిన సూత్రము ప్రకారంగా 'నీటి సామర్థ్యాన్ని' లెక్క కట్టవలెను.

  1mcft నీరు - వరిపంటకు 6 ఎకరాలకు

  1mcft నీరు -ఆరుతడి పంటలకు 13 ఎకరాలకు లేదా
- గత సంవత్సరము ఒక డి.సి.లో సాధించిన సరాసరి నీటి సామర్థ్యత ఏది ఎక్కువగా ఉంటే దానిని ప్రాతిపదికగా తీసుకోవాలి.
- రానున్న ఖరీఫ్‌లో టి.సి. పైపుల వద్ద కూడా ఇచ్చిన నీటిని కొలిచి ఎంత నీరు వాడింది నమోదు చేయాలి. వచ్చే సీజన్‌లో టి.సి. వారి నీటి వినియోగ సామర్థ్యాన్ని లెక్కించవలసి ఉంటుంది.
- సాగునీటి సామర్థ్యాన్ని మెరుగుపరచుకోవడానికి పంటమార్పిడి పద్ధతులను (ఆరుతడి పంటలు)గాని నీటి వినియోగ పద్ధతులను (On & Off, వారబంది) అనుసరించవలెను.
- శ్రీ వరి పద్ధతి పాటిస్తే వరికి నీటి అవసరము చాలా తగ్గుతుంది. దిగుబడి పెరుగుతుంది. దీనికై ప్రభుత్వ ప్రోత్సహకాలున్నాయి.
- ఆరుతడి పంటల వలన నీటి అవసరము తగ్గుతుంది. విలువ ఆధారిత పంటలను పండించవచ్చు.
- సూక్ష్మ సేద్యంద్వారా కూడా సాగునీటి వినియోగాన్ని సమర్థవంతముగా నిర్వహించవచ్చును.
- విడుదల చేసిన నీరు కాలువలో వృధా పోకుండా చూసుకోవాలి.
- నేరుగా వరి విత్తనాలని నాటడం, యంత్రం ద్వారా నాట్లు వేయడం, భూమిని లేజరు లెవలర్ ద్వారా చదునుగా ఉంచడం వంటి చర్యల వలన కూడా నీటి వినియోగసామర్థ్యాన్ని పెంచవచ్చును.
- కాలువ నీరు మరియు బోరు బావుల నీరు వీలునుబట్టి వాడటం వలన (కంజన్‌క్టివ్ వాడకం) నీటి వినియోగ సామర్థ్యం పెరుగుతుంది. బావులు / బోరులున్న రైతులు ఎన్ని తడులకు వారి బావి/ బోరునీరు వాడారో తెలుసుకొని నమోదు చేయాలి.

## సాగునీటి సంఘాలు ఎందుకు?

1. నీటిపారుదల వ్యవస్థ యాజమాన్యంలో రైతులకు భాగస్వామ్య కల్పన
2. నీటిపారుదల వ్యవస్థల సక్రమ నిర్వహణ
3. సమర్థమైన నీటి పంపిణీ
4. వ్యవసాయోత్పత్తుల అభివృద్ధి
5. ఆర్థిక వనరుల అభివృద్ధి
6. నీటిపారుదల వ్యవస్థల సమగ్ర అభివృద్ధి







## చట్టం యొక్క ఉద్దేశ్యములు

- నీటి వినియోగదారులను సంఘటిత పరచుట
- నీటిపారుదల వ్యవస్థ యాజమాన్యంలోను నిర్వహణలోను రైతు సంఘాలకు పటిష్ఠమైన పాత్ర కల్పించుట.
- నీటిని సమర్థవంతముగాను, విశ్వసనీయంగాను, న్యాయోచితంగాను పంపిణీ చేయుట.
- వ్యవసాయోత్పత్తుల అభివృద్ధి
- నీటిపారుదల మౌలిక సదుపాయములను శాస్త్రీయముగాను, క్రమపద్ధతులలోను అభివృద్ధి పరచుల, నిర్వహించుట.





## నీటిపారుదల వ్యవస్థ

ఆయకట్టు విస్తీర్ణాన్ని బట్టి మూడు విధాలు

1. చిన్నతరహా ప్రాజెక్టులు

(5000 ఎకరాల వరకు)

- చెరువులు
- వాగులు - వంకలకు ఆనకట్ట కట్టి నీటి మళ్ళింపు పథకాలు
- ఎత్తిపోతల పథకాలు

2. మధ్యతరహా ప్రాజెక్టులు

(5000-25000 ఎకరాల వరకు)

- రిజర్వాయర్లు
- ఆనకట్టల ద్వారా మళ్ళింపు పథకాలు
- ఎత్తిపోతల పథకాలు

3. భారీతరహా ప్రాజెక్టులు

(25,000 ఎకరాల వరకు)

- పెద్ద రిజర్వాయర్లు
- ఆనకట్టలు / బ్యారేజీలు
- ఎత్తిపోతల పథకాలు



## సాగునీటి వ్యవస్థలో రైతు సంఘాలు

- భారీ నీటిపారుదల (మూడంచెల) వ్యవస్థ
  - ప్రాజెక్టు కమిటీ
  - డిస్ట్రిబ్యూటరీ కమిటీ
  - సాగునీటి సంఘాలు
- మధ్యతరహా నీటిపారుదల (రెండంచెల) వ్యవస్థ
  - ప్రాజెక్టు కమిటి
  - సాగునీటి సంఘాలు
- చిన్నతరహా నీటిపారుదల వ్యవస్థ
  - సాగునీటి సంఘాలు

## సాగు నీటి సంఘాలు - సభ్యత్వము

- నీటి వాడకందారుల సర్వసభ్య సంఘంలో సభ్యత్వం ఈ క్రింది విధంగా ఉంటుంది.
- ఓటు హక్కు కలవారు
  - భూకమత దార్లు
  - సొంతదారు మరియు కౌలుదారు, ఇద్దరు భూకమతాలను అయిన భూమి విషయములో కౌలుదారు.
  - చట్టబద్ధమైన అనుభవదారు
- ఓటుహక్కు లేనివారు (కొ-ఆప్ట్ సభ్యులు)
  - ఇతర నీటివాడకందారులు
- ఒక వ్యక్తి సంఘ పరిధిలో ఒకటి కంటే ఎక్కువ ప్రాదేశిక నియోజకవర్గాలలో భూమి కలిగి ఉన్నప్పటికీ ఒక నియోజకవర్గములో మాత్రమే ఓటు హక్కు కలిగి ఉంటాడు









## పదవీకాలం

- సాగునీటి సంఘాలలో
  - అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు పదవీ కాలము రెండు సంవత్సరములు
  - టి.సి. మెంబర్ల పదవీకాలం ఆరు సంవత్సరములు
  - ప్రతి రెండు సంవత్సరములకు మూడింట ఒక వంతు టి.సి. మెంబర్లు పదవీ విరమణ పొంది కొత్త సభ్యులు ఎన్నుకోబడతారు
- డిస్ట్రిబ్యూటరీ కమిటీలలో
  - అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు పదవీ కాలము రెండు సంవత్సరములు
- ప్రాజెక్టు కమిటీలలో
  - ఛైర్మన్, వైస్-ఛైర్మన్ పదవీ కాలము రెండు సంవత్సరములు

## ఎపెక్సు కమిటి - విధులు

- ప్రభుత్వం అవసరమని భావించి నియమించిన సభ్యులతో ఏర్పాటు
- చట్ట నిబంధనల అమలుకు కమిటీచే విధానాలు రూపొందించుట
- రైతు సంఘాల చట్టంలో నిర్వహణ అవసరాలకు రైతు సంస్థలకు ఆదేశాలిచ్చుట



## పరివర్తన కాలిక ఏర్పాట్లు

ఈ చట్టపు నిబంధనల క్రింద అట్టి రైతుల సంస్థ తగు రీతిగా ఏర్పాటు అగునంతవరకు లేక తిరిగి ఏర్పాటు అగునంత వరకు అట్టి మేనేజింగు కమిటీ, పదవిని స్వీకరించునంత వరకు రైతుల సంస్థ మరియు దాని మేనేజింగు కమిటీ యొక్క అధికారములను వినియోగించుటకు, కృత్యములను నిర్వర్తించుటకు, ప్రభుత్వము అధిసూచన ద్వారా అధికారిని లేక అధికారులను లేదా విహిత పరచబడినట్లుగా నిర్వహణ తీరు బాగుగా ఉన్నదని నిర్ణయము చేయబడిన రైతుల సంస్థల నుండి నిష్క్రమించుచున్నట్టి అధ్యక్షుడు లేక ఛైర్మనును లేదా రైతుల సంస్థల సర్వసభ్య సమావేశపు అంగీకారముతో, అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు మరియు నలుగురు (4) సభ్యులతో కూడిన ఒక మేనేజింగు కమిటీని ఏర్పాటు చేయవచ్చును.

## రీకాల్ ప్రక్రియ (అవిశ్వాస తీర్మానం)

- రైతు సంస్థల ఛైర్మన్/అధ్యక్షుడు/మేనేజింగ్ కమిటీ సభ్యులను రీకాల్ చేయవచ్చును
- వ్యక్తి పదవి చేపట్టిన తేదీ నుండి ఒక ఏడాది తరువాత మాత్రమే
- మూడింట ఒక వంతు తక్కువ కానట్టి ఓటు హక్కుగల సభ్యులచే వ్రాతమూలకముగా ప్రతిపాదన
- ఆమోదం కొరకు ప్రత్యేక సర్వసభ్య సమావేశం ఏర్పాటు
- సర్వ సభ్య సమావేశము కనీస సభ్యుల సంఖ్య
  - సాగునీటి సంఘం - 50 శాతం
  - డిస్ట్రిబ్యూటరీ మరియు ప్రాజెక్టు కమిటీ - 75 శాతం
- మెజారిటీ సభ్యుల మద్దతుతో అవిశ్వాస తీర్మానం ఆమోదం
- కాంపిటెంట్ అథారిటి (సమర్ధ ప్రాధికారి) అధికారి ఉత్తర్వు ద్వారా పదవి నుండి తొలగింపు



## ఉప సంఘాలు (సబ్ కమిటీలు)

నిర్దిష్ట కర్తవ్యాలను నిర్వహించుటకు ఈ క్రింది సబ్ కమిటీలు ఏర్పాటు చేయవలెను

1. పనుల సబ్-కమిటీ
2. నీటి యాజమాన్యం సబ్-కమిటీ
3. ఆర్థిక వనరుల సబ్-కమిటీ
4. పర్యవేక్షణ, మూల్యాంకన, శిక్షణ సబ్-కమిటీ

- మేనేజింగ్ కమిటీ సభ్యుడు కన్వీనరు
- ఈ కమిటీలో నలుగురు సభ్యులు ఉండవలెను
- ఈ కమిటీలు మేనేజింగు కమిటీ పర్యవేక్షణలో పనిచేస్తాయి
- సాగునీటి మౌలిక సదుపాయములను శాస్త్రీయముగాను, క్రమపద్ధతులలోను అభివృద్ధి పరచుట, నిర్వహించుట.

- డిస్ట్రిబ్యూటరీ కమిటీ, సబ్-కమిటీలలో సభ్యులను ప్రాదేశిక నియోజకవర్గాల సభ్యులనుండి ఎంపిక చేయుట
- భారీతరహా ప్రాజెక్టు కమిటి, సబ్-కమిటీలలో సభ్యులను నీటి వినియోగ సంఘాల అధ్యక్షుల నుండి ఎంపిక చేయుట
- మధ్యతరహా ప్రాజెక్టు కమిటీ సబ్‌కమిటీలలో సభ్యులను సాగునీటి సంఘ ప్రాదేశిక నియోజక వర్గాల సభ్యుల నుండి ఎంపిక చేయుట
- నీటి యాజమాన్యం సబ్-కమిటీకి కన్వీనరుగా ఉపాధ్యక్షుడు తప్పనిసరి
- సర్వసభ్య సమావేశంచే కమిటీల ఏర్పాటు
- సబ్-కమిటీలు ఏర్పాటు కానిచో అధ్యక్షునిపై చట్టరీత్యా చర్య

## పనుల ఉప సంఘం (సబ్-కమిటీ)

- సభ్యులతో వ్యవస్థ నిర్వహణకు ప్రత్యక్ష పరిశీలనకై ఏర్పాటు
- పరిపాలక (అడ్మినిస్ట్రేటివ్) ఆమోదం కొరకు పనుల అంచనాల సిఫార్సు
- సంఘ పరిధిలో పనుల నాణ్యత పర్యవేక్షణ
- చేసిన పనులకు కొలతల రికార్డు చేయుటకు ఏర్పాటు
- చేసిన పనులకు బిల్లు చెల్లించుటకు సిఫార్సు

### ఆర్థిక వనరుల ఉప సంఘం (సబ్-కమిటీ)

- వనరుల సమీకరణ
- ఆర్థిక బడ్జెట్ తయారీ, సర్వసభ్య సమావేశంలో ఆమోదం
- సభ్యులనుండి నీటితీరువా / రుసుము / బకాయిల వసూలకు తోడ్పాటు
- వనరుల వాడకంపై మేనేజింగ్ కమిటీకి సిఫార్సు
- ఆర్థిక విషయాల రికార్డుల నిర్వహణ





### నీటి యాజమాన్యం ఉపసంఘం (సబ్-కమిటీ)

- నీటి పంపిణీ విషయంలో సర్వసభ్య సమావేశం నిర్ణయాల అమలు
- వ్యవస్థ పెట్రోలింగ్, నీటి పంపిణీ క్రమబద్ధీకరణ ఏర్పాట్లు
- సాగునీరు, డ్రైనేజీ వ్యవస్థల నిరంతర తనిఖీ
- సక్రమ నీటి వినియోగం కొరకు కృషి
- నీటి విడుదలను రికార్డు చేయడం
- నీటి వినియోగంలో ఉల్లంఘనలను మేనేజింగ్ కమిటీకి తెలుపట
- నీటి పంపిణీ ప్రణాళిక రూపకల్పనలో సహకారం
- నీటి వినియోగదారుల రికార్డులను నిర్వహించడం



**పర్యవేక్షణ, మూల్యాంకన, శిక్షణ ఉపసంఘం (సబ్-కమిటీ)**

- నీటి వినియోగదారుల శిక్షణ అవసరములను గుర్తించడం, నిర్వహించడం
- నీటి వినియోగంలో పొదుపు నేర్పడం
- ఈ క్రింది అంశాలపై పర్యవేక్షణ
  - సాగు విస్తీర్ణం
  - ఉత్పాదకత
  - వివాదాల పరిష్కారం
  - వనరుల అభివృద్ధి

**<u>రైతు సంస్థలలో ఖాళీల భర్తీ</u>**

**(1) సాగునీటి సంఘంలో**

- అధ్యక్ష పదవి ఖాళీ అయినచో
  - ఉపాధ్యక్షునితో
  - జాయింట్ అకౌంటు ఆపరేట్ చేయడానికి మేనేజింగ్ కమిటీ ఒక సభ్యుడిని నామినేట్ చేయాలి.
- ఉపాధ్యక్ష పదవి ఖాళీ అయినచో
  - టి.సి. మెంబరు నామినేటు చేయడం ద్వారా
- టి.సి. మెంబరు ఖాళీ అయినచో
  - సాగునీటి వినియోగదారుని నామినేట్ చేయడం ద్వారా

**(2) డిస్ట్రిబ్యూటరీ / ప్రాజెక్టు కమిటిలో**

- అధ్యక్ష / చైర్మన్ పదవి ఖాళీ అయినచో
  - ఉపాధ్యక్షునితో
  - జాయింట్ అకౌంట్ ఆపరేటు చేయడానికి మేనేజింగ్ కమిటీ ఒక సభ్యుడిని నామినేట్ చేయాలి.
- ఉపాధ్యక్ష / వైస్ చైర్మన్ పదివి ఖాళీ అయినచో
  - మేనేజింగ్ కమిటి సభ్యుని నామినేటు చేయడం ద్వారా.

**(పై పదవులు మేనేజింగ్ కమిటీలచే నామినేషన్ ద్వారా భర్తీ చేయబడతాయి.**

**భర్తీ చేసిన పదవులలో మళ్ళీ ఎన్నికలు జరుగునంతవరకు కొనసాగుతారు)**

## రైతు సంఘముల విధులు

- ప్రతి సంఘమునకు
  - ప్రత్యేకమైన పేరు, గుర్తింపు
  - సామాన్య ముద్ర (మొహరు)
  - శాశ్వత ఉత్తరాధికారం (ప్రతిపత్తి)
  - నిర్ణీత పనులు
  - చట్ట పరమైన సంస్థగా కోర్టులకు వెళ్ళు హక్కు
  - స్వయం నిర్ణయాధికారాలు (చట్టంకు లోబడి)









- పంట సీజన్ చివరలో వ్యవస్థ నిర్వహణ ప్రణాళిక తయారు చేయుట మరియు అమలు చేయుట
- సర్వసభ్యుల ఆమోదముతో ప్రణాళికను అమలు పరచుట
- నీటి తీరువా డిమాండ్ల తయారీలో, వసూళ్ళలో రెవెన్యూ శాఖకి తోడ్పడుట
- వనరుల సేకరణ, అక్కౌంట్ల నిర్వహణ
- నిర్ణీత రికార్డుల నిర్వహణ
- సర్వసభ్యమండలి సమావేశము నిర్వహించుట
- వార్షిక ఆర్థిక తనిఖీ (ఆడిట్), సామాజిక తనిఖీల ద్వారా పారదర్శకతను పాటించుట



- వివాదాల పరిష్కారం
- కాలువగట్లపై చెరువుగట్లపై చెట్ల పెంపకం ప్రోత్సహించుట
- కార్యవర్తన ప్రాంతంలోని మురుగు కాలువల నిర్వహణ
- సంఘాల ఆస్తిని అన్యాక్రాంతము చేయుటకు అధికారము లేదు
- నీటి దుర్వినియోగం, వ్యర్థంకావడాన్ని అరికట్టడము, నివారించడము మరియు అట్టిచర్యలకు పాల్పడినవారికి నిబంధనల ప్రకారము దండనలు (శిక్షలు) విధించడం
- నీటిపారుదల కాల్వలను, ఇతర కట్టడాల మరమ్మత్తులు మరియు సంరక్షణ



## చైర్మన్ / అధ్యక్షుని విధులు

- సమావేశాలు సకాలంలో ప్రజాస్వామ్య పద్ధతిలో నిర్వహించడం
- సంఘ సభ్యులతో కలిసి సంఘ విధానాలపై నిర్ణయాలు తీసుకొనుట
- ఆర్థిక వనరుల అభివృద్ధికి కృషి
- ఆర్థిక తనిఖీ/సామాజిక తనిఖీ చేయించడం
- పారదర్శకత పాటించుటలో కృషి
- ఉప సంఘాల ఏర్పాటు తప్పనిసరి
- సంఘ స్థాయిలో వివాదాల పరిష్కారము
- బ్యాంకు లావాదేవీలను ఉపాధ్యక్షునితో కలసి నిర్వహించుట



- సందర్భాన్ని బట్టి సర్వసభ్య సమావేశము / మేనేజింగ్ కమిటీ నిర్ణయాలలో సమాన ఓట్లు వచ్చిన, నిర్ణాయక ఓటు వేసే హక్కు
- సాగునీటి పంపిణీ, ప్రణాళిక ప్రకారం జరిపించుట
- పంపిణీలో సమానవత్వం పాటించుట
- నీటి తీరువా వసూళ్ళలో సహకారము
- సంబంధిత రికార్డుల నిర్వహణ
- ప్రభుత్వ శాఖలతో సత్సంబంధాలు
- ఇతర రైతు సంస్థలతో కలిసి జట్టుగా పనిచేయుట
- రైతు సంఘాల కార్యక్రమములన్నిటికి బాధ్యుడుగా వ్యవహరించుట

- వ్యవస్థ నిర్వహణకుగాను సభ్యులతో ప్రత్యక్ష పరిశీలన
- మేనేజింగ్ కమిటి సభ్యుల ఆమోదముతో పనుల ఎంపిక
- పనులకు మేనేజింగ్ కమిటి ఒప్పుదలతో పరిపాలక ఆమోదము
- సంఘముద్వారా నిర్వహణ పనులు చేపట్టడం
- నిర్వహణ పనుల నాణ్యత పరిరక్షించడం
- ఛైర్మన్/అధ్యక్షుడిగా అనర్హత :
  - ఆర్థిక పరమైన ఆడిట్ చేయనిచో
  - సర్వసభ్య సమావేశాలను నిర్వహించనిచో
  - సబ్ కమిటీలను ఏర్పాటు చేయనిచో

**వైస్ ప్రెసిడెంట్ / వైస్ ఛైర్మన్ విధులు**

- సంఘ అధ్యక్షుడు / ఛైర్మన్‌తో కలిసి జాయింట్ అకౌంట్‌ను నిర్వహించడం
- అధ్యక్షుడు / ఛైర్మన్ లేని సమయంలో అధ్యక్షునిగా వ్యవహరించడం
- నీటి యాజమాన్యం సబ్ కమిటీకి కన్వీనరు



## మేనేజింగ్ కమిటి విధులు

- పంటకాలంలో ప్రణాళికలు రూపొందించుట, అమలు పరచుట
- బడ్జెట్ తయారి, వనరుల సమీకరణ, వనరుల కేటాయింపు
- రాబడి, ఖర్చు, ఆస్తులు, అప్పుల వార్షిక లెక్కలు రూపొందించుట
- నీటి వినియోగం క్రమబద్ధీకరణ
- పనుల అమలును నిర్వహించడం
- సభ్యుల శిక్షణ కార్యక్రమాలు చేపట్టడం
- ప్రాథమిక రికార్డుల తయారి, నిర్వహణ
- సర్వసభ్య సంఘము నిర్ణయాల అమలు
- సభ్యుల మధ్య వివాదముల పరిష్కారము

## మేనేజింగ్ కమిటీలో కో-ఆప్టెడ్ సభ్యులు

- చిన్ననీటి తరహా సాగునీటి సంఘము
  - గ్రామ పంచాయితీచే నామినేటు చేయబడిన ఇద్దరు గ్రామ పంచాయితీ సభ్యులు (ఒక పురుషుడు, ఒక మహిళ)
- పంపిణీ కమిటీ – (D.C)
  - కలెక్టర్‌చే నామినేటు చేయబడిన మండల ప్రజా పరిషత్తు అధ్యక్షులు
- మధ్యతరహా ప్రాజెక్ట కమిటీ
  - కలెక్టర్‌చే నామినేటు చేయబడిన ఎం.ఎల్.ఎలు, ఎం.పిలు మరియు మండల ప్రజాపరిషత్తు అధ్యక్షులు
- భారీ తరహా ప్రాజెక్టు కమిటి
  - ప్రభుత్వముచే నామినేటు చేయబడిన ఎం.ఎల్.ఎలు, ఎం.పి.లు మరియు జిల్లా పరిషత్తు అధ్యక్షులు
- నామినేటేడ్ సభ్యులకు ఓటు హక్కు ఉండదు

## సభ్యుల హక్కులు

- నీటి విడుదలలో మెరుగుదలలు / మార్పులు సూచించడం
- నీటి లభ్యత, కేటాయింపులు, నీటి సరఫరా కాలం గురించి సమాచారము తెలుసుకోవడం
- వాడకం కోసం నిర్దేశించిన కోటా ప్రకారం నీరు తీసుకోవడం
- నీటి వినియోగ దార్ల సంఘం నిర్వహణ పరిధిలోపల ఎవరేని యితర నీటి వినియోగ దారునికి నీటి వాటాను విక్రయిచండం లేదా బదిలీ చేయడం
- సర్వసభ్య సమావేశంలో పాల్గొని, వార్షిక నివేదికలు స్వీకరించడం
- సంఘం కార్యకలాపాల నుండి సమానమైన ప్రయోజనాలు పొందడం



## వ్యక్తిగత నీటి వినియోగదారుల బాధ్యత

- తమ పంట భూమిలో కాలువలు / తూముల పరిరక్షణ
- నీటి విడుదల ప్రణాళికలకు కట్టుబడుట
- వ్యవస్థ నిర్వహణలో అక్రమజోక్యం చేసుకోరాదు
- నీటి వృధా అరికట్టడం
- ఇతరుల పంటలకు నష్టం చేకూర్చకూడదు
- సక్రమ నీటిపారుదల పద్ధతులను పాటించాలి
- భూమిని, నీటిని సమర్ధవంతంగా వినియోగించాలి

- సాగునీటి రుసుం (నీటి తీరువా)/ చార్జీలు - సక్రమ చెల్లింపు
- ఉత్పాదకత పెంపుకు కృషి
- వ్యవస్థ తనిఖీ, ఉత్పాదక / ఉత్పత్తి ప్రయోగాలను అనుమతించడం
- అన్ని సమావేశాలలో పాల్గొని సంస్థ సమర్ధవంతంగా పనిచేయుటకు తోడ్పడుట
- నీటి సంబంధిత తగాదాల పరిష్కారములో యాజమాన్య కమిటీకి సహకారం

## సర్వసభ్య సంఘం అధికారాలు

- **సర్వసభ్య సంఘం ఈ క్రింది అధికారాలు కలిగి ఉంటుంది.**

- ప్రతి పంట సీజను కోసం కార్యాచరణ ప్రణాళికను ఆమోదించడం, దాని అమలు ప్రాంతంలో ఆ ప్రణాళికను సమీక్షించడం.
- ఆమోదించిన కార్యాచరణ ప్రణాళిక అనుసరించి వివిధ ప్రధాన కాలువలు / పంపిణీ కాలువలు / చిన్న కాలువలు / నీటి మార్గాలకు నీటిని కేటాయించడం.
- నీటి క్రమబద్ధీకరణ, పంపిణీ విధానాలపై నిర్ణయాలు చేయడం.
- వార్షిక, దీర్ఘకాలిక, ఆర్థిక, పనుల సంబంధమైన ప్రణాళికలను రూపొందించడం, నిర్వహణ / మరమ్మత్తులు / శ్రద్ధగా చేయవలసిన పనులకు

ప్రాధాన్యతలు ఇవ్వడం.

- వార్షిక ఆర్థిక బడ్జెట్‌ను ఆమోదించడం, లోగడ సంవత్సరము బడ్జెట్ నిర్వహణ సమీక్షించడం.
- సంఘం వివిధ కార్యకలాపాలు, కర్తవ్య నిర్వహణ కోసం సభ్యుల ఉపసంఘాలను ఏర్పాటు చేయడం.
- వివిధ కార్యకలాపాల పనులకు అవసరమైనట్టి నిధిని సృష్టించడం లేదా ఏర్పాటు చేయడం.
- చట్టంలోని 20వ భాగం క్రింద నిర్వచించిన ప్రకారము ఫీజులను విధించడం.
- చట్టం 22వ విభాగంలో నిర్వచించిన ప్రకారం సంఘమునకు వనరులు చేకూరే నిర్ణయాలు తీసుకోవడం.
- ఎప్పటికప్పుడు నిర్దిష్ట పరిమితులలోపల అనుమతించదగు పరిపాలనా ఖర్చులను నిర్ణయించడం.
- చట్టంలోని 10వ విభాగం ప్రకారము రీకాల్ ప్రొసీడింగ్‌లను అమలు పర్చడం.
- నీటి పన్నులు మరియు సంఘం కార్యకలాపాల నిమిత్తం విరాళాలు యివ్వని సభ్యులకు నీరు సరఫరా చేయకుండా నిర్ణయం తీసుకోవడం.




## సర్వసభ్య సమావేశములు

- సంవత్సరంలో కనీసం రెండుసార్లు సమావేశాలు (ఖరీఫ్, రబి ముందర)
- నోటీసు ఎజెండాతో సమావేశం తేదీకి 7 రోజులు ముందుగా చేతి/పోస్టు/ప్రచురణ/నోటీసు బోర్డు/టాంటాం (ద్వారా)
- కోరమ్ 3వ వంతు సభ్యులు
- కోరమ్‌లేని సమావేశములు రెండు రోజులు మించకుండా వాయిదా
- వాయిదాపడిన సమావేశానికి కోరమ్ అవసరము లేదు
- ఛైర్మన్/అధ్యక్షుడు లేనప్పుడు, వైస్‌ఛైర్మన్/ఉపాధ్యక్షుడు అధ్యక్షత వహించుట
- నిర్ణయాలు మినిట్స్ పుస్తకంలో రికార్డు చేయాలి
- మినిట్స్ ప్రతిని పైస్థాయి సంస్థకు పంపాలి.
- సర్వసభ్య సమావేశాలు జరగనిచో అధ్యక్షునిపై చర్య

## మేనేజింగ్ కమిటీ సమావేశములు

- నెలలో కనీసం ఒకసారి సమావేశం
- నోటీసు చేతి/పోస్టు/నోటీసు బోర్డు ద్వారా తెలియపరచుట
- కోరమ్‌గా 3వ వంతు సభ్యులు
- కోరమ్‌లేని సమావేశములు ఒకరోజు మించకుండా వాయిదా
- వాయిదాపడిన సమావేశమునకు ఎటువంటి కోరమ్ అవసరము లేదు
- ఛైర్మన్/అధ్యక్షుడు లేనప్పుడు, వైస్‌ఛైర్మన్ / ఉపాధ్యక్షుడు అధ్యత వహించుట
- నిర్ణయాలు మినిట్స్ పుస్తకంలో రికార్డు చేయాలి
- మినిట్స్ ప్రతిని పైస్థాయి సంస్థకు పంపాలి.

## నిర్వహణ మరమ్మత్తు పనులు

**A క్యాటగిరి పనులు : నిర్వహణ, మరమ్మత్తు పనులు**

పూడిక తీయడం, తూడల తొలగింపు, రివిట్‌మెంట్, గట్ల మరమ్మత్తులు, షటర్ రిపేర్లు, లైనింగ్ రిపేర్లు, గండ్లు పూడ్చడం, షటర్లను శుభ్రపరచడం మరియు ఆయిలింగ్ చేయడం, గేట్లకు రంగువేయడం

**B క్యాటగిరి పనులు : పునరుద్ధరణ పనులు**

తూములు, రెగ్యులేటర్లు మరియు కొలిచే పరికరాలు

**C క్యాటగిరి పనులు : కొత్త పనులు**

కాలువ వ్యవస్థ ఆధునీకరణ, వ్యవస్థ మెరుగు పరచటానికి చేపట్టే ఇతరత్రాపనులు

A, B క్యాటగిరి పనుల బాధ్యత నీటి సంఘాలదే.

C క్యాటగిరి పనుల బాధ్యత సాగునీటి శాఖదే, టెండర్ల ద్వార పనులు అమలు.

◆ అందుబాటులో వున్న నిధులతో నిర్వహణ - మరమ్మత్తు పనులకు ప్రణాళిక తయారీ, (సంబంధిత అధికారితో కలిసి) 5 లక్షల రూపాయలు, అంతకు లోబడి ఉన్న నిర్వహణ, కనీస మరమ్మత్తుల పనులు రైతు సంస్థలు (సాగునీటిసంఘాలు, సబ్‌కమిటీలు) చేపట్టవచ్చు.

* G.O.M.S.No.46 తేది 24.2.2007 నీటిపారుదల & ఆయకట్టు అభివృద్ధి శాఖ ప్రకారం





## సాంకేతిక అనుమతికి అధికారాలు

(పరిపాలన ఆమోదం తదుపరి)

1. కార్యనిర్వహణ ఇంజనీరు (EE)
   రూ. 10,00,000 వరకు
2. పర్యవేక్షక ఇంజనీరు (SE)
   రూ. 10,00,000 మించి

సాంకేతిక అనుమతి పరిపాలన (అడ్మినిస్ట్రేటివ్) ఆమోదమునకు మించరాదు




## వ్యవస్థ నిర్వహణ విధానం

- కాలినడక ద్వారా ప్రత్యక్ష పరిశీలన
- అవసరమైన పనుల గుర్తింపు
- గుర్తించిన పనులలో నిధులు / ప్రాధాన్యత ననుసరించి ఎంపిక చేసిన పనులకు మేనేజింగ్ కమిటీ ఆమోదం
- అంచనాలకు మేనేజింగ్ కమిటీచే పరిపాలక ఆమోదం
- సమర్థ ప్రాధాకారిచే సాంకేతిక ఆమోదం (పరిపాలక (అడ్మినిస్ట్రేటివ్) ఆమోదానికి లోబడి)
- సంబంధిత రిజిష్టర్‌లో నమోదు
- ప్రభుత్వ అధికారులతో ఒప్పందం
- నిర్వహణ పనులు సంఘమే చేపట్టాలి





- కొలతలు రికార్డు చేయు విధానము
  - మట్టిపని చేపట్టడానికి ముందే కొలతలు
  - పని తరువాత తిరిగి కొలతలు
  - లెవెల్ కొలతలలో, పిట్ కొలతలలో ఏది తక్కువ అయితే దానికి చెల్లింపు
  - రాయి / కట్టుబడికి కొలతల ఆధారంగా చెల్లింపు
- బిల్లు చెల్లింపు
  - పనుల సబ్‌కమిటి అనుమతితో రూ. 1,000 వరకూ నగదు చెల్లింపు
  - పై బడిన మొత్తం చెక్కుద్వారా పనుల సబ్-కమిటి ఆమోదంతో చెల్లింపు
  - నగదు పుస్తకంలో రికార్డు చేయడం



## ఆచరణాత్మక ప్రణాళిక - నీటి కేటాయింపు

- **ఖరీఫ్‌సీజన్‌కు**
- సమర్థ ప్రాధికారి సహాయంతో, ప్రభుత్వం ఇచ్చు ఆదేశాలను బట్టి ఖరీఫ్ సీజన్ ప్రారంభమవడానికి ముందు నీరు లభ్యతను మదింపుచేసి, పంపిణీ సంఘాలకు నీటి కేటాయింపు చేయాలి.
- పంపిణీ సంఘం తన అధికారపరిధిలో ఉన్న నీటి వినియోగదార్ల సంఘాలకు నీరు కేటాయించాలి.
- అయితే మధ్య తరహా సాగునీటి ప్రాజెక్టులలో ప్రాజెక్టు కమిటీ నీటి వినియోగ దార్ల సంఘాలకు నీటి కేటాయింపు చేయాలి.
- చిన్న తరహా నీటివనరులలో నీటి వినియోగదార్ల సంఘం చెరువులో నిల్వ/ప్రవాహంపై ఆధారపడి సాగునీటిని అందుబాటులో వంచాల్సిన ఆచరణాత్మక ప్రణాళిక, నీటి విడుదల తేదీని నిర్ణయించాలి.

- **రబీ సీజన్‌కు**
- వాస్తవ నీటి లభ్యత ఆధారంగా సాగునీటికి అందుబాటులో వుంచవలసిన విస్తీర్ణాన్ని ప్రాజెక్టు కమిటీ నిర్ణయిస్తుంది.
- పంపిణీ సంఘాలు, నీటి వినియోగదార్ల సంఘాల మధ్య నీటిని సమానంగా కేటాయించాలి.
- మధ్యతరహా మరియు చిన్నతరహా సాగునీటి వ్యవస్థలలో ఒకకాలం పాటు సర్క్యులర్ రొటేషన్ అవలంభించడం ద్వారా సమానమైన పంపిణీ చేయవచ్చును.
- ప్రతి రైతు సంఘం ఆచరణాత్మక ప్రణాళిక రూపొందించాలి.
- రైతు సంఘం నిర్ణయించిన విధంగా నీరు తీసుకోవడాన్ని నిర్దేశిత గేజ్ కేంద్రాలవద్ద ప్రతిరోజు పర్యవేక్షించాలి.
- ప్రతి రైతు సంఘం, నీరు తీసికోవడాన్ని మరియు పంపిణీని ప్రతి 15 రోజులకొకసారి సమీక్షించాలి మరియు దిద్దుబాటు చర్యలు తీసుకోవాలి.
- ప్రతి సీజన్ చివర సంబంధిత రైతు సంఘం నీరు కల్పించబడిన విస్తీర్ణం, నీటి సరఫరా పరిమాణం పంటల విస్తీర్ణంతో పాటు అందిన నీరు వినియోగించిన నీరు గురించి ఒక నివేదిక తయారు చేయాలి.
- రైతు సంఘం, నీటి బడ్జెట్‌లో లోటుపాట్లు, తప్పిదాలను విశ్లేషించి, తరువాత పైస్థాయి సంఘానికి నివేదించాలి.





## నీటి క్రమబద్ధీకరణ

- ◆ నీటి బడ్జెట్‌ను తయారు చేసిన తరువాత, ఈ క్రింది విధంగా రైతు సంఘం నీటి క్రమబద్ధీకరణ గురించి ఒక ప్రణాళిక రూపొందించాలి.
- నీటి విడుదల, మూసివేత తేదీలను సభ్యులందరికి బాగా ముందుగా తెలియజేయాలి.
- వినియోగ దార్లందరికి, నీటిని సమానంగా పంపిణీ చేయడం.
- తయారు చేసిన ఆచరణాత్మక ప్రణాళిక ఆధారంగా రైతు సంఘం నీటిని తీసుకోవాలి మరియు ప్రవాహాలను పర్యవేక్షించాలి.
- రైతు సంఘాల్లో ప్రతి ఔట్‌లెట్‌ను వారబందీ షెడ్యూలు తయారు చేయాలి.

- రైతు సంఘం సమర్థ ప్రాధికారి సహాయంతో వ్యవసాయ, రెవెన్యూ సిబ్బందితోపాటు ఆయకట్టు అజ్మాయిషీ నిర్వహించాలి.
- రైతు సంఘం, పర్యవేక్షణల నిమిత్తము తన అధికార పరిధిలోపల కావలసినట్టి సాధనాలను నెలకొల్పవచ్చును.



## కాంపిటెంట్ అథారిటీ - విధులు

(ఇంజనీరింగ్)

- ◆ సాగునీటి వ్యవస్థ నిర్వహణ ప్రణాళిక తయారిలో తోడ్పాటు
- ◆ సాగునీటి నియంత్రణ / కార్యాచరణ ప్రణాళిక తయారు చేయుటలో సహకారం
- ◆ సంఘ సమావేశములో పాల్గొని సంబంధిత రికార్డులు పూర్తి చేయుటలో తోడ్పడుట
- ◆ అవసరమైన సాంకేతిక వివరాలు సమకూర్చుట
- ◆ నీటి సరఫరా క్రమబద్ధీకరించుటలో సలహాలిచ్చుట



- శిక్షణ కార్యక్రమాల్లో సహకరించుట
- ప్రత్యక్ష పరిశీలనలో గుర్తించిన పనులను ప్రాధాన్యత మేరకు రూపొందించుట
- పనులకు అంచనాలు తయారు చేయుట
- పనులను సాంకేతిక ఆమోదము తెలుపుట
- కొలతలు రికార్డ్ చేసి బిల్లులు తయారు చేయుట
- సాగునీటి వ్యవస్థలో రైతు సంఘాలు మౌలిక మార్పులు చేయకుండా చూచుట
- మార్పులు జరిగినచో నీటిపారుదల శాఖ దృష్టికి తీసుకువచ్చుట
- నీటి పన్ను మదింపు చేయుట
- రీకాల్ ప్రక్రియ చేపట్టుట




## రైతు సంస్థలు - ఆర్థిక వనరులు

- నీటి పన్నులో వాటా
- సంఘ పరిధిలో ఆస్తులు, సంపత్తుల నుండి ఆదాయం
- రైతు సంస్థలచే వసూలు చేసిన ప్రత్యేక ఫీజులు
- ఇతర వనరుల నుండి సేకరించిన మొత్తం
- రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు మంజూరు చేసిన నిధులు

## సాగునీటి సంఘం ఆఫీసు ఏర్పాటు





## సాగునీటి సంఘం ఆఫీసు ఏర్పాటు*

- పన్ను వసూళ్ళు 90 శాతం మించితే సంఘానికి 10 శాతం అదనపు ప్రోత్సాహక నిధులు ఇవ్వబడతాయి.
- పన్ను వసూళ్ళ నుంచి పొందిన ప్లవ్‌బ్యాక్ నిధుల మొత్తంలో 10 శాతం సొమ్మును సాగునీటి సంఘం ఆఫీసు ఏర్పాటు మరియు నిర్వహణ ఖర్చులకు వినియోగించుకోవచ్చును.



### ఆఫీసు ఏర్పాటుకు అయ్యే పరిపాలనా ఖర్చులు*

1 **పునరావృతం (Nonrecurring) కానటువంటి ఖర్చులు** : కుర్చీలు, టేబులు, వైట్ బోర్డు, ఆయకట్టు మ్యాప్, ఓటరు లిస్టు, అల్మారాకొనుగొళ్లకు మరియు సామాజిక తనిఖి బోర్డు ఏర్పాటు

2 **పునరావృతం (Recurring) అయ్యే ఖర్చులు** : ఆఫీసు అద్దె, రికార్డులు, స్టేషనరీ, లస్కర్ల జీతాలు.

* G.O.M.S.No.96 తేది 8.6.2007 నీటిపారుదల & ఆయకట్టు అభివృద్ధి శాఖ ప్రకారం

## నీటి పన్ను వివరాలు

| క్రమ సంఖ్య | పంట రకము | నీటి పన్ను (ఎకరాకు) రూ.లలో | |
|---|---|---|---|
| | | కేటగిరి-1 | కేటగిరి-2 |
| 1 | మొదటి లేక మాగాణి పంట | 200 | 100 |
| 2 | రెండవ మరియు మూడవ మాగాణి పంట | 150 | 100 |
| 3 | మొదటి ఆరుతడి పంట | 100 | 60 |
| 4 | రెండవ మరియు మూడవ ఆరుతడి పంట | 100 | 60 |
| 5 | రెండు కార్ల పంట | 350 | 350 |
| 6 | ఆక్వా కల్చర్ | 500 | 500 |

**కేటగిరి-1 : భారీ, మధ్యతరహా ప్రాజెక్టులు, కేటగిరి-2 : చెరువులు చిన్ననీటి వనరులు**

## రైతు సంస్థలకు నీటి తీరువా వాటా

| రైతు సంఘాలు | భారీ తరహా ప్రాజెక్టు | | మధ్య తరహా ప్రాజెక్టు | |
|---|---|---|---|---|
| | పనులకు | పరిపాలన ఖర్చులకు | పనులకు | పరిపాలన ఖర్చులకు |
| సాగునీటి సంఘం | 50% | 10% | 50% | 10% |
| డిస్ట్రిబ్యూటరీ కమిటి | 15% | 5% | - | - |
| ప్రాజెక్టు కమిటి | 14% | 1% | 30% | 5% |
| గ్రామ పంచాయతి | 5% | - | 5% | - |

**ప్రభుత్వ ఉత్తర్వు సంఖ్య 170, తేది 14.10.2008 నీటిపారుదల & ఆయకట్టు అభివృద్ధి శాఖ (జనరల్ IV.1) ప్రకారం**

## నేరములు

- నీటిపారుదల వ్యవస్థకు నష్టము కలిగించుట
- వ్యవస్థను మార్చుట, విస్తృత పరుచుట, ఆటకంము చేయుట
- నీటిని వృధా చేయడం
- నీటిని కలుషితం చేయడం
- నీటికొలత సాధనాలను తొలగించడం
- నీటి పంపిణీ ఆటంక పరచడం



## శిక్షలు

- రెండు సంవత్సరముల వరకు జైలు (లేక) 5 వేల రూపాయల వరకు జరిమానా (లేక) రెండూను
- ఈ చట్టంలో శిక్షలకు ఇతర చట్టముల ద్వారా కూడా శిక్షార్హత
- అపరాధ విషయమున రైతు సంస్థలతో రాజీ పడుటకు వెయ్యి రూపాయల మొత్తము విధింపు
- రాజీపడిన పిమ్మట అతన్ని కస్టడీ నుండి విడిచి పెట్టడం



## వివిధ సంఘాలలో వివాదములు - పరిష్కారములు

| | వివాదము | పరిష్కారము |
|---|---|---|
| 1. | <u>భారీ తరహా ప్రాజెక్టు</u> | |
| ◆ | నీటి వినియోగదారుల మధ్య - | నీటి సంఘ మేనేజింగ్ కమిటీచే |
| ◆ | నీటి సంఘ సభ్యులు - మేనేజింగ్ కమిటీ మధ్యలేక రెండు నీటి సంఘాల మధ్య | పంపిణీ కమిటీ మేనేజింగ్ కమిటీచే |
| ◆ | రెండు పంపిణీ కమిటీల - మధ్య | ప్రాజెక్టు కమిటీ మేనేజింగ్ కమిటీచే |
| ◆ | రెండు ప్రాజెక్టు కమిటీల మధ్య- | అపెక్స్ కమిటీచే |
| 2 | <u>మధ్యతరహా ప్రాజెక్టు</u> | |
| ◆ | నీటి వినియోగదారులమధ్య - | నీటి సంఘ మేనేజింగ్ కమిటీచే |
| ◆ | నీటి సంఘ సభ్యులు - మేనేజింగ్ కమిటీ మధ్య లేక రెండు నీటి సంఘాల మధ్య | ప్రాజెక్టు కమిటీ మేనేజింగ్ కమిటీచే |

| వివాదము | పరిష్కారము |
| --- | --- |
| ◆ రెండు ప్రాజెక్టుకమిటీల మధ్య | - అపెక్స్ కమిటీచే |

**3. చిన్న తరహా ప్రాజెక్టు**

| | |
| --- | --- |
| ◆ నీటి వినియోగ దారుల మధ్య | - నీటి సంఘము మేనేజింగ్ కమిటీచే |
| ◆ నీటి సంఘ సభ్యులు | - కార్య నిర్వాహక ఇంజనీరుచే |
| మేనేజింగ్ కమిటీ మధ్య లేక రెండు నీటి సంఘాల మధ్య | - వివాదాలు 15 రోజుల లోగా పరిష్కరించాలి |

## అప్పీళ్ళు

**1. భారీ తరహా ప్రాజెక్టు**

- నీటి సంఘం నిర్ణయాలపై డిస్ట్రిబ్యూటరీ కమిటీకి
- డిస్ట్రిబ్యూటరీ కమిటీ నిర్ణయాలపై ప్రాజెక్టు కమిటీకి
- ప్రాజెక్టు కమిటీ నిర్ణయాలపై ఎపెక్స్ కమిటీకి

**2. మధ్యతరహా ప్రాజెక్టు**

- నీటి సంఘం నిర్ణయాలపై ప్రాజెక్టు కమిటీకి
- ప్రాజెక్టు కమిటీ నిర్ణయాలపై అపెక్స్ కమిటీకి

**3. చిన్న తరహా ప్రాజెక్టు**

- కార్య నిర్వాహక ఇంజనీరు నిర్ణయాలపై పర్యవేక్షక ఇంజనీరుకు

సూచన :

1 పై దశలలో అప్పీళ్ళపై నిర్ణయాలు అంతిమమై వుంటాయి

2 అప్పీళ్ళు 30 రోజులలో చేయాలి

3 పరిష్కారములు 15 రోజులలో జరగాలి.



## నిర్వహించవలసిన రికార్డులు

- ఆయకట్టు మ్యాపు
- ఆస్తుల రికార్డులు (ఫారం 1 నుండి 4)
- సభ్యత్వం రికార్డులు (ఫారం 5)
- గేజ్ రిజిష్టరు (ఫారం 6)
- పరిపాలక మరియు సాంకేతిక ఆమోదము రిజిష్టరు (ఫారం 7)
- క్యాష్ బుక్ (ఫారం 8)
- ప్రత్యేక ఫీజు మరియు ఇతర వసూళ్ల రిజిష్టరు (ఫారం 9)
- మినిట్స్ బుక్కు (ఫారం 10)
- రశీదు పుస్తకము (ఫారం 11)
- పంటల విస్తీర్ణ మరియు నీటిపన్ను రిజిష్టరు (ఫారం12)

(అనుబంధం-1 చూడుడు)

### ఆర్థిక తనిఖీ విధానము

అన్ని స్థాయిల సంస్థలు తమతమ లెక్కలను ఆడిట్ చేయించవలెను. ఆడిట్ చేయు విధానము.

1. ప్రతి ఆర్థిక సంవత్సరము చివరన క్రొత్త ఆర్థిక సంవత్సరము ప్రారంభమైన తరువాత 3 నెలలకు మించకుండా రైతు సంఘం తన అకౌంట్లను ఆడిట్ చేయించాలి.

2. **ఆడిటర్ ఎంపిక**

అ) మేనేజింగ్ కమిటీ ఆడిటింగ్ పనిలో తగినంత అనుభవము కలిగిన ఒక ఆడిటర్‌ను నియమించాలి.

**ఆ) ఆర్థిక లావాదేవీలు**

10.00 లక్షల వరకు ఉంటే – ఆడిటర్

10.00 లక్షలు మించితే – చార్టర్డ్ అకౌంటెంట్

3. **ఆడిటర్ చేయవలసిన పని**

అ) నియామకము పొందిన 30 రోజులలోపల రాబడులు, వ్యయానికి సంబంధించిన అకౌంట్లు పరిశీలించాలి.

ఆ) అకౌంట్లు స్టేట్‌మెంట్ల బ్యాలన్స్ షీటుతో సహా, ఆడిట్ నివేదికను ధ్రువీకృత సంతకము చేసి రైతు సంఘం అధ్యక్షునికి పంపాలి.

4. **ఆడిట్ నివేదిక ఆమోదము**

అ) సర్వ సభ్య సమావేశంలో ఆమోదము కొరకు సమర్పించాలి.

ఆ) సర్వ సభ్య సంఘం నిర్ణయాలను మేనేజింగ్ కమిటీ అమలు జరపాలి.

ఇ) ఆడిట్ ప్రతిని కార్యనిర్వాహక ఇంజనీరు / పర్యవేక్షక ఇంజనీరుకు అందజేయవలెను.

### సామాజిక తనిఖీ లక్ష్యములు

- **పారదర్శకత**
  - దాపరికము లేకుండుట
- **సంఘము సక్రమముగా పనిచేయు నట్లు చేయుట**
  - అవినీతి లేకుండుట
  - పక్షపాత వైఖరి చూపకుండుట
- **ప్రజలలో నమ్మకము పెంపొందించుట**



### సామాజిక తనిఖీ అంశములు

- నీటి పంపిణీలో సమానత
- పంట విధానము
- ఉత్పత్తిలో పెరుగుదల
- ఉత్పాదకతలో పెరుగుదల
- పంటల మార్పిడి
- సాగునీటి వినియోగ సామర్థ్యం
- నిర్వహణ పనులను గుర్తించిన విధానము
- వనరుల వినియోగం
- చేపట్టిన పనుల నాణ్యత



### సామాజిక తనిఖీ అమలు విధానము

- కమిటీని నియమించుట
- సభ్యులకు అవగాహన కలిగించుట
- ప్రణాళికను రూపొందించుట
- సమయమును నిర్ణయించుట
- ప్రజల అభిప్రాయములు సేకరించుట
- జనరల్ బాడీలో నివేదిక సమర్పించి చర్చించుట
- సలహా ప్రకారం సంఘ పనితీరును మెరుగు పరిచేటట్లు చూడడం

### రాజీనామాల ఆమోదము

- నీటి వినియోగదార్ల సంఘ టిసి మెంబరు, అధ్యక్ష, ఉపాధ్యక్షుల రాజీనామాలను పర్యవేక్షక ఇంజనీరు ఆమోదించాలి.
- పంపిణీ కమిటీ, అధ్యక్ష, ఉపాధ్యక్షుల రాజీనామాలను చీఫ్ ఇంజనీరు ఆమోదించాలి.
- ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్, వైస్ ఛైర్మన్‌ల రాజీనామాలను కమీషనర్ ఆమోదించాలి.
- సంబంధిత అధికార్లు రాజీనామాలు ఆమోదించే ముందు రాజీనామా చేయు వ్యక్తిపై ఏవైనా అభియోగాలు మరియు నిధుల దుర్వినియోగం వంటి అంశాలు ఉన్నవేమో పరిశీలించి, ఉంటే తగిన చర్య చేపట్టాలి.

### ఆర్థిక బడ్జెట్ తయారుచేయుట

- ఆదాయము వచ్చు మార్గములను గుర్తించి, ఆదాయమును విశ్లేషించుట
- వివిధ కార్యకలాపాలకు వనరుల కేటాయింపు
- ఆర్థిక విధానములను రూపొందించుట
- ఆదాయ వ్యయములు సమముగా నుండునట్లు బడ్జెట్ తయారు చేయుట.
- సర్వసభ్య సమావేశముచే ఆమోదం పొందుట.

## జలవనరుల శాఖ సహకారం



- సంస్థలకు ఎన్నికలలో సహకారం
- సంస్థల నిర్వహణ, నీటి పంపిణీలపై తగు సలహాలు
- సంస్థలకు తగురీతిలో సాంకేతిక పరిజ్ఞానము అందజేయుట
- సంస్థల ఆధ్వర్యంలో సాధారణ మరమ్మత్తుల పనులు
- సాగునీటి నియంత్రణ కార్యాచరణ ప్రణాళిక తయారీలో సహకారం
- నీటి పంపిణీలో సహకారం
- నీటి తరగాదాల పరిష్కారంలో సహకారం
- సంఘము నిర్వహించవలసిన రికార్డుల నిర్వహణలో సహకారం

## రెవెన్యూ శాఖ సహకారం



- ఆయకట్టు ప్రాంతంలో గల రైతుల కమతములు, సర్వే నంబర్ల వారీగా భూమి వివరములు తెలియపరచుట
- రైతులకు 'పట్టాదారు పాసు పుస్తకములు' తయారు చేసి అందజేయుట
- భూకమతాల వారీగా, సాగునీటి పారుదల విస్తీర్ణము నమోదు చేయుట / చేసే విధానములో నీటి సంఘాలకు తర్ఫీదు
- నీటి తీరువా విధింపు / వసూళ్ళలో రైతు సంస్థలకు తర్ఫీదు
- భూ సంబంధిత సమస్యలకు న్యాయపరమైన పరిష్కారములు చేయుట
- ఆదాయము సమకూర్చుకొనే విషయములో తోడ్పాటు
- సంస్థ ఎన్నికల నిర్వహణ విధానములో శిక్షణ
- ఆక్రమణల తొలగింపు విధానములో సహకారం
- నీటి పన్ను పూర్తి వసూలు





## వ్యవసాయ శాఖ సహకారం

- ప్రతి రైతు సంస్థకు వ్యవసాయ శాఖ నుండి సమర్థప్రాధికారి నియామకము
- పంటల అధిక దిగుబడికి తోడ్పాటు
- సాంకేతిక పరిజ్ఞానము రైతు సంస్థలకు అందజేయుట
- పంటల కవసరమగు నీటి పంపిణీపై సలహాలు
- నాణ్యమైన విత్తనముల సేకరణలో తోడ్పాటు
- ఎరువులు, పోషక పదార్ధముల వాడుకలో సలహాలు
- క్రిమిసంహారక మందుల వాడకంలో సంస్థలకు సలహాలు



## నీటి ప్రవాహ కొలతలు -వాటి అవసరం

- నిర్ణయించిన ప్రకారం ఎంత నీరు సరఫరా అయినది తెలుసుకొనుటకు
- ప్రణాళిక ప్రకారం నీటిని నియంత్రణ చేయడానికి
- ప్రణాళిక ఆధారంగా సీజన్‌కు ముందు మరియు తరువాత నీటి కేటాయింపును సమీక్షించుటకు




## నీటి ప్రవాహ కొలతల పద్ధతులు

- **ప్రత్యక్ష పద్ధతి**
  - ఒక నిర్మాణం ద్వారా లేక పరికరం ద్వారా నీటి ప్రవాహాన్ని కొలవవచ్చును.
- **పరోక్ష పద్ధతి**
  - ప్రవాహ ప్రాంత అడ్డుకోత ప్రదేశాన్ని వేగంతో గుణించి నీటి ప్రవాహాన్ని కొలవవచ్చును.

## నడవడిక సరిగాలేని మరియు అనర్హతకు లోనైన మేనేజింగ్ కమిటీ సభ్యుల, అధ్యక్ష/ఉపాధ్యక్ష ఛైర్మన్/వైస్ ఛైర్మన్‌లకు సంబంధించి చర్య

- సాగునీటి సంఘ మేనేజింగ్ కమిటీ సభ్యుడు, అధ్యక్ష / ఉపాధ్యక్షులపై పర్యవేక్షక ఇంజనీరు చర్య తీసుకోవచ్చును.
- పర్యవేక్షక ఇంజనీరు చర్యపై జిల్లా కలెక్టరుకు నెలలోపు అప్పీలు చేసుకోవచ్చును.
- పంపిణీ కమిటీ సభ్యుడు, అధ్యక్ష / ఉపాధ్యక్షులపై ఛీఫ్ ఇంజనీరు చర్య తీసుకోవచ్చును.
- ఛీఫ్ ఇంజనీరు చర్యపై కమీషనర్‌కు నెలలోపు అప్పీలు చేసుకోవచ్చును.
- ప్రాజెక్టు కమిటీ సభ్యుడు, అధ్యక్ష / ఉపాధ్యక్షులపై కమీషనర్ చర్యతీసుకోవచ్చును.
- కమీషనర్ చర్యపై, ప్రభుత్వానికి నెలలోపు అప్పీలు చేసుకోవచ్చును.



# ఆస్తుల రిజిష్టర్

## ఫారం-I

## అంశకాలిక (ఇన్ వెంటరీ) రిజిష్టర్ ఫారం

## వ్యవస్థ మరియు అనుబంధ నిర్మాణముల వివరములు

| క్రమ సంఖ్య | కెనాల్ ఆఫ్‌టేక్ (మైనర్) వివరములు | కాలువ / ఫీల్డ్ ఛానల్స్ వివరములు | | నిర్మాణ వివరములు | |
|---|---|---|---|---|---|
| | | బెడ్‌వెడల్పు | ఇతర వివరములు కొలతలు / లైన్డ్ / అన్‌లైన్డ్ | నిర్మాణపు పేరు/స్వభావం | వివరములు/కొలతలు హైడ్రాలిక్ నిర్మాణములు |
| | | | | | |

# ఆస్తుల రిజిష్టర్

## ఫారం-II

## ఖాళీ భూములు మరియు భవనముల రిజిష్టరు

| క్రమ సంఖ్య | భూముల / భవనముల స్థానం | | భవనములు ఉన్న భూమి (ప్లాటు) విస్తీర్ణం సర్వే నెం. | భవన వివరములు విస్తీర్ణము / ఆర్.సి.సి. / టైల్డ్ మొదలగునవి | భూములు | | | | రిమార్కులు |
|---|---|---|---|---|---|---|---|---|---|
| | మండలం | గ్రామము | | | విస్తీర్ణం | సర్వేనెంబర్ | మాగాణి | ఆరుతడి | |
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 |
| | | | | | | | | | |

# ఫారం-III

## వివిధరకముల ఆస్తుల నుండి ఆదాయ వివరములు

| క్రమ సం॥ | సంవత్సరము | చేపల నుండి ఆదాయం | | | | చెట్ల నుండి ఆదాయం | | | | గడ్డి నుండి ఆదాయం | | | | భూమి/నిర్మాణము/అద్దె/లీజ్ నుండి వచ్చిన ఆదాయము | | | | యంత్రము/యంత్ర పరికరముల నుండి ఆదాయం | | | | ఇతర అంశములు | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | చెరువు/ కుంట విస్తీర్ణం | వేలం మొత్తం | అందిన మొత్తం | బాకీ | చెరువు/ కుంట విస్తీర్ణం | వేలం మొత్తం | అందిన మొత్తం | బాకీ | వివర ములు | వేలం మొత్తం | అందిన మొత్తం | బాకీ | వివర ములు | వేలం మొత్తం | అందిన మొత్తం | బాకీ | వివర ములు | వేలం మొత్తం | అందిన మొత్తం | బాకీ | వివర ములు | వేలం మొత్తం | అందిన మొత్తం | బాకీ |
| (1) | (2) | (3) | (4) | (5) | (6) | (7) | (9) | (9) | (10) | (11) | (12) | (13) | (14) | (15) | (16) | (17) | (18) | (19) | (20) | (21) | (22) | (23) | (24) | (25) | (26) |
| | | | | | | | | | | | | | | | | | | | | | | | | | |

# యంత్రముల రిజిష్టరు

## ఫారం-IV

| క్రమ సంఖ్య (1) | యంత్రం మోడల్/ ఇంజను నంబరు మొ॥ వివరములు (2) | కొనుగోలు చేసిన / సేకరించిన తేది (3) | ఎక్కడి నుండి తీసుకున్నది (4) | యంత్రం విలువ | | రిమార్కులు (7) |
|---|---|---|---|---|---|---|
| | | | | పుస్తకపు విలువ (5) | ప్రస్తుత విలువ (6) | |
| | | | | | | |

# సభ్యుల రిజిష్టరు

## సభ్యుల ఓటింగ్ హక్కుల వివరములు

## ఫారం-V ఎ

| క్రమ సంఖ్య | ఓటరు వివరములు | | మండలం | గ్రామం | సర్వే నం ॥ | భూమి విస్తీర్ణం | | సాగుచేయబడిన విస్తీర్ణం | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| | పేరు | తండ్రి పేరు | | | | మాగాణి | ఆరుతడి | మాగాణి | ఆరుతడి |
| (1) | (2) | (3) | (4) | (5) | (6) | (7) | (8) | (9) | (10) |
| | | | | | | | | | |

# సభ్యుల రిజిష్టరు

## ఓటు హక్కు లేని సభ్యుల వివరములు

## ఫారం-V బి

| క్రమ సంఖ్య | ఓటరు వివరములు | | మండలం | గ్రామం | సర్వే నం॥ | భూమి విస్తీర్ణం | | సాగుచేయబడిన విస్తీర్ణం | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| | పేరు | తండ్రి పేరు | | | | మాగాణి | ఆరుతడి | మాగాణి | ఆరుతడి |
| (1) | (2) | (3) | (4) | (5) | (6) | (7) | (8) | (9) | (10) |
| | | | | | | | | | |

# సాగునీటి సంఘం - ఇతర సభ్యుల వివరములు

## ఫారం-V సి

| క్రమ సంఖ్య (1) | సంస్థ / వ్యక్తి పేరు (2) | నీటి వినియోగం (3) | సభ్యుల పేర్లు (4) | చిరునామా (5) |
|---|---|---|---|---|
| | | | | |

# నీటి ప్రవాహం, కెనాల్ గేజ్ రిజిష్టర్

## ఫారం-VI

బెడ్ వెడల్పు : గేజ్ : డిశ్చార్జ్:

| తేది (1) | సమయం (2) | సాగునీటి సంఘం పరిధిలో మొదట్లో గేజ్ లోతు (3) | డిశ్చార్జ్ (క్యూసెక్కులు) (4) | సాగునీటి సంఘం పరిధి చివరి గేజ్‌లోతు (5) | డిశ్చార్జ్ క్యూసెక్కులలో (6) | నీటి వినియోగం | |
|---|---|---|---|---|---|---|---|
| | | | | | | క్యూసెక్కులలో (7) | మిలియన్ క్యూసెక్‌లలో (8) |
| | | | | | | | |

# మంజూరీల రిజిష్టర్

## ఫారం-VII

### పరిపాలన మరియు సాంకేతిక పరమైన మంజూరీల మరియు చెల్లింపుల రిజిష్టర్

| క్రమ సం॥ | పనుల వివరములు | పరిపాలన మంజూరి | | | కాంపిటెంట్ అధారిటీచే సాంకేతిక పరమైన మంజూరు తేది | ప్రారంభించిన తేది | కాలవ్యవధి/ లక్ష్యం పూర్తి చేయు తేది. | ఆర్థిక పరమైన వివరములు | | పూర్తి కాబడిన పని | | తనిఖీ వివరములు / రిమార్కులు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | మేనేజింగ్ కమిటీ తీర్మానం మరియు తేది | అంచనా విలువ | వసూళ్ళ సంఖ్య | | | | మొదటి అడ్వాన్స్ మొత్తం/తేది | తరువాత ఇచ్చిన మొత్తం/తేది | పూర్తి అయిన తేది | పూర్తి అయిన పని విలువ చెల్లింపు మొత్తం | |
| (1) | (2) | (3) | (4) | (5) | (6) | (7) | (8) | (9) | (10) | (11) | (12) | (13) |
| | | | | | | | | | | | | |

# నగదు పుస్తకం

## ఫారం-VIII

సాగునీటి సంఘం పేరు :

నెల :

గ్రామము :

మండలం :

జిల్లా :

వసూళ్ళు

| తేది | వసూళ్ళ సంఖ్య | పరిపాలన మంజూరులు | | | రిమార్కులు |
|---|---|---|---|---|---|
| | | వసూళ్ళ వివరములు | ప్రారంభపు నిల్వ | మొత్తం | |
| (1) | (2) | (3) | (4) | (5) | (6) |
| | | | | | |

చెల్లింపులు

| తేది | ఓచర్ నంబరు | చెల్లింపు వివరములు | చెల్లింపులు | | చెక్ నంబరు | రిమార్కులు |
|---|---|---|---|---|---|---|
| | | | నగదు | చెక్ | | |
| (1) | (2) | (3) | (4) | (5) | (6) | (7) |
| | | | | | | |

# ప్రత్యేకమైన ఫీజులు / ఇతిర వసూళ్ళ రిజిష్టర్

## ఫారం-IX

| క్రమ సంఖ్య (1) | తీర్మానపు వివరములు (2) | ఎవరినుండి వసూలు కాబడినది (వ్యక్తి పేరు) (3) | లెవీ మొత్తం (డిమాండు) (4) | చెల్లించిన మొత్తం (5) | బాకీ (6) | నగదు పుస్తకంలో నమోదు | | రిమార్కులు (9) |
|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | | తేది (7) | క్రమ సంఖ్య (8) | |
| | | | | | | | | |

# మినిట్స్ పుస్తకము

## ఫారం-X

| తేది (1) | అజెండా అంశములు (2) | చర్చలు మరియు తీర్మానాలు (3) |
| --- | --- | --- |
| | | |

# రశీదు పుస్తకము

## ఫారం-XI

అసలు రశీదు
(రైతు సంఘం ముద్ర)

రశీదు నెం. తేది :

రూపాయలు ........................................

........................................ నివాసి

........................................

కుమారుడు ........................................

నుండి ........................................

నిమిత్తం ........................................

........................................ ముట్టినది

స్థలం :

తేది :

రైతు సంఘం
అధీకృత
అధికారి సంతకం

అసలు రశీదు
(రైతు సంఘం ముద్ర)

రశీదు నెం. తేది :

రూపాయలు ........................................

........................................ నివాసి

........................................

కుమారుడు ........................................

నుండి ........................................

నిమిత్తం ........................................

........................................ ముట్టినది

స్థలం :

తేది :

రైతు సంఘం
అధీకృత
అధికారి సంతకం

# పంటల విస్తీర్ణం మరియు నీటిపన్ను రిజిష్టరు

## ఫారం-XII

సాగునీటి సంఘం పేరు :

| క్రమ సంఖ్య | భూమి స్వంతదారుని పేరు / తండ్రి పేరు | సర్వే నెం. | స్థానికీకరణ ప్రకారం కమతం విస్తీర్ణము | పంటరకం మాగాణి/ఆరుతడి | వెట్టింగ్‌ల సంఖ్య | నీటిపన్ను వివరాలు | | | | రిమార్కులు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | | ధర (ఎకరానికి) | మొత్తము | చెల్లింపు | బాకీ | |
| (1) | (2) | (3) | (4) | (5) | (6) | (7) | (8) | (9) | (10) | (11) |
| | | | | | | | | | | |

## పంటల వారీగా నీటి అవసరత

| పంట పేరు | నీటి పరిమాణము (మి.మీ.లలో) |
|---|---|
| వరి | 1240 |
| వేరుశనగ | 550 |
| చెరుకు | 2800 |
| రాగులు | 400–450 |
| సజ్జలు | 400–550 |
| మొక్కజొన్న | 400–550 |
| పొగాకు | 300–400 |
| ప్రత్తి | 650–850 |
| గోధుమ | 450–600 |
| ఆముదము | 500 |
| పొద్దు తిరుగుడు | 350–500 |
| సోయాబీన్ | 450 |
| మిరప | 500 |
| అరటి | 1500–2250 |

# సాగునీటి సంఘము పనితీరుపై స్వయం సమీక్షకు ప్రమాణాలు-సూచికలు

| క్రమ సంఖ్య | ప్రమాణము-సూచికల వివరణ | ప్రామాణికాంశాలు | ప్రామాణికం | మార్కులు | వర్గము | లభించిన మార్కులు | ప్రతిపాదించిన కార్యక్రమం |
|---|---|---|---|---|---|---|---|
| I | **భాగస్వామ్యము & చర్చలు** | | | | | | |
| 1 | క్రమం తప్పకుండా మేనేజింగ్ కమిటీ సమావేశాలు | మేనేజింగ్ కమిటీ మీటింగులు 6 కన్నా తక్కువ జరిగినవి. | 5 | 1 | బాగాలేదు | | |
| | | మేనేజింగ్ కమిటీ మీటింగులు 6 కన్నా ఎక్కువ జరిగినవి. | | 2 | సగటున ఉన్నది | | |
| | | మేనేజింగ్ కమిటీ మీటింగులు 9 కన్నా ఎక్కువ జరిగినవి. | | 3 | బాగుంది | | |
| | | మేనేజింగ్ కమిటీ మీటింగులు 12 కన్నా ఎక్కువ జరిగినవి. | | 5 | చాలాబాగుంది | | |
| 2 | సర్వసభ్య సమావేశాల్లో రైతుల భాగస్వామ్యం | సర్వసభ్య సమావేశాలు జరుగలేదు | 5 | 1 | బాగాలేదు | | |
| | | ఒక్క మీటింగు జరిగింది 50% కన్నా తక్కువ రైతులు పాల్గొన్నారు | | 2 | సగటున ఉన్నది | | |
| | | ఒక్క మీటింగు జరిగింది 50% కన్నా ఎక్కువ రైతులు పాల్గొన్నారు | | 3 | బాగుంది | | |
| | | రెండు మీటింగులు జరిగినవి 30% కన్నా ఎక్కువ రైతులు పాల్గొన్నారు | | 5 | చాలాబాగుంది | | |
| 3 | పారదర్శకత - (సమాచారం రైతులకు తెలియడం) | ఖర్చుల వివరాలపై సాగు నీటి సంఘ రైతులకు ఏమాత్రము అవగాహన లేదు. | 5 | 1 | బాగాలేదు | | |
| | | ఖర్చుల వివరాలు ప్రాదేశిక సభ్యులకు మాత్రమే తెలుసు | | 2 | సగటున ఉన్నది | | |
| | | రైతులకు తెలియజేయుటకు కమ్యునిటీ భవనాలమీద ఖర్చుల వివరాలు వ్రాయుట. | | 3 | బాగుంది | | |
| | | సాగునీటి సంఘము సర్వసభ్య సమావేశాలలో చదివి చెప్పుట, సోషల్ ఆడిట్ బోర్డుమీద ఖర్చుల వివరాలు రాసి రైతులకు తెలియజేయుట. | | 5 | చాలాబాగుంది | | |
| | | | 15 | | | | |
| II | **పని తీరు** | | | | | | |
| 4 | నీటి వినియోగ సామర్థ్యము (ఎకరాలు/ యం.సి.ఎఫ్.టి) | 5 ఎకరాల తక్కువ | 15 | 5 | బాగాలేదు | | |
| | | 5-8 ఎకరాల మధ్యన | | 8 | సగటున ఉన్నది | | |
| | | 8-10 ఎకరాల మధ్యన | | 11 | బాగుంది | | |
| | | 10 ఎకరాల కన్నా ఎక్కువ | | 15 | చాలాబాగుంది | | |
| 5 | రెండవ పంట విస్తీర్ణము (రబి) | స్థిరీకరించబడిన ఆయకట్టునుండి 25% కన్నా తక్కువ | 5 | 1 | బాగాలేదు | | |
| | | స్థిరీకరించబడిన ఆయకట్టునుండి 25-50% మధ్యన | | 2 | సగటున ఉన్నది | | |
| | | స్థిరీకరించబడిన ఆయకట్టునుండి 50-85% మధ్యన | | 3 | బాగుంది | | |
| | | స్థిరీకరించబడిన ఆయకట్టునుండి 85% కన్నా ఎక్కువ | | 5 | చాలాబాగుంది | | |
| 6 | నీటిపన్ను వసూళ్ళు | 50% కన్నా తక్కువ | 10 | 2 | బాగాలేదు | | |
| | | 50-75% మధ్యన | | 5 | సగటున ఉన్నది | | |
| | | 75-90% మధ్యన | | 8 | బాగుంది | | |
| | | 90% కన్నా ఎక్కువ | | 10 | చాలాబాగుంది | | |
| 7 | అదనపు నిధుల సమీకరణ (ఎక్కువ నీటి పన్ను విధించుట ద్వారా - ఇతర వనరుల ద్వారా | ఏమి లేదు | 5 | 1 | బాగాలేదు | | |
| | | పన్ను మొత్తంలో 20% ఎక్కువ | | 2 | సగటున ఉన్నది | | |
| | | పన్ను మొత్తంలో 21-50 % మధ్యన | | 3 | బాగుంది | | |
| | | పన్ను మొత్తంలో 50% ఎక్కువ | | 5 | చాలాబాగుంది | | |
| | | | 35 | | | | |
| III | **యాజమాన్యము మరియు నిర్వహణ** | | | | | | |
| 8 | రికార్డుల నిర్వహణ | అసలు రికార్డులు లేవు. | 5 | 1 | బాగాలేదు | | |
| | | అప్పుడప్పుడు రికార్డులు వ్రాస్తారు. | | 2 | సగటున ఉన్నది | | |
| | | రికార్డులు నిర్వహిస్తున్నారు కానీ ఎప్పటికప్పుడు వ్రాయడం లేదు. | | 3 | బాగుంది | | |
| | | రికార్డులు నిర్వహిస్తూ ఎప్పటికప్పుడు వ్రాస్తున్నారు. | | 5 | చాలాబాగుంది | | |

# సాగునీటి సంఘము పనితీరుపై స్వయం సమీక్షకు ప్రమాణాలు-సూచికలు

| క్రమ సంఖ్య | ప్రమాణము-సూచికల వివరణ | ప్రామాణికాంశాలు | ప్రామాణికం | మార్కులు | వర్గము | లభించిన మార్కులు | ప్రతిపాదించిన కార్యక్రమం |
|---|---|---|---|---|---|---|---|
| III | **యాజమాన్యము మరియు నిర్వహణ** | | | | | | |
| ౯ | నీటి విడుదల ప్రణాళిక అమలు | నీటి విడుదల ప్రణాళిక వేయులేను సమాచారాన్ని రైతులకు అందించలేదు | 5 | 1 | బాగాలేదు | | |
| | | నీటి విడుదల సమాచారాన్ని అందించి ప్రణాళిక 50% తేడాతో అమలు వేయుట. | | 2 | సగటున ఉన్నది | | |
